GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్


మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసేజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం...
epaper.www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 244 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 03-03-2025 | పేజీలు : 3

# పాలమూరు బిడ్డని ఓర్వ లేకపోతున్నారు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



**టీ మీడియా, మార్చి 2, వనపర్తి బ్యూరో :**

పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే కొంతమంది ఓర్వలేక పోతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి బహిరంగ సభలో పాల్గొన్న సీఎం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో పాటు, ప్రతిపక్షాలపై కూడా విమర్శలు చేశారు. తాను రాజకీయాల్లో రాణించడంలో వనపర్తి పాత్ర ఎంతో ఉందని, వనపర్తి తనకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇచ్చిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "వనపర్తి ప్రాంతంలో ఎన్నటికి తెగిపోని బంధం నాది. వనపర్తి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఐదేళ్ల క్రితం వనపర్తి లో గెలిచిన ఎమ్మెల్యే రాజకీయాలను కలుషితం చేశారు. వనపర్తి లో అనేక విద్యాసంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే పునాది వేశాయి. వనపర్తిలో నేను నేర్చుకున్న రాజకీయ చైతన్యం తోనే తెలంగాణ ముఖ్యమంత్రి గా మీ ముందు నిలబడ్డ" అని రేవంత్ వెల్లడించారు.

22 వేల కోట్ల రుణమాఫీ.. 25 లక్షల 50 వేల రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ జరిగిందా లేదా గుండెలపై చేయి వేసుకొని చెప్పాలని సీఎం రేవంత్ ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే 7625 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్ల కు పైగా పెరిగినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్, యాభై లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్, బీజేపీ వాళ్ల కు ఆడబిడ్డ లు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే 50 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం చేశారని, అందుకోసం ఆర్టీసీకి ప్రభుత్వం రూ.4500 కోట్ల చెల్లించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

### డ్వాక్రా సంఘాలు నిర్వీర్యం

స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సున్నా వడ్డీ, పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదని అన్నారు. వనపర్తి సాక్షి గా ఈ రోజు రూ.1000 కోట్ల రుణాలను ఆడబిడ్డలకు ఇచ్చామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని, అయినా కూడా స్వయం సహాయక సంఘాలను ఆదుకునే బాధ్యత తనదే అని సీఎం రేవంత్ ప్రకటించారు. హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే స్వయం సహాయక మహిళల కోసం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థల పక్కనే మహిళా సంఘాలకు మూడున్నర ఎకరాల స్థలం ఇస్తారని ఎప్పుడైనా ఊహించారా..? అని ప్రశ్నించారు. అదానీ, అంబానీ లే కాదు స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని, 1000 బస్సులను స్వయం సహాయక మహిళలతో కొనుగోలు చేయించి ఆర్టీసీ కి అద్దెకు ఇచ్చేలా చేశామని, ప్రభుత్వ పాఠశాల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు బట్టలు కుట్టే పనిని స్వయం సహాయక మహిళలకు కల్పించామని సీఎం గుర్తు చేశారు. మహిళలపై పేరు మీద ఇందిరమ్మ ఇళు ల.. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను మహిళల పేరుతో ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారు. మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలు ఇచ్చామని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పుకొచ్చారు. 22 వేల టీచర్లకు ప్రమోషన్లు, 35 వేల టీచర్లకు బదిలీలు చేసి వారి సమస్యలు పరిష్కరించినట్లు వెల్లడించారు.

### పదేళ్ల పాటు ఫామ్ హౌస్ లో పడుకుని..

కేసీఆర్ పదేళ్ల పాటు ఫామ్ హౌస్‌లో పడుకొని ప్రజల గురించి ఆలోచించలేదని సీఎం రేవంత్ విమర్శించారు. పదేళ్లలో ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు ఎందుకు వలస పోతున్నారని, వలసలు పోతున్న పాలమూరు ప్రజల గురించి కేసీఆర్ ఏనాడైనా ఆలోచించారా? పదేళ్లలో పాలమూరు ప్రాజెక్ట్‌ను ఎందుకు పూర్తి చేయలేదు? బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు ఎందుకు పూర్తి చేయలేదు..? ఆర్డీఎస్ ఎందుకు ఎండిపోయింది..? అని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ పదేళ్ల పాటు పడావు పెట్టడంతో కుప్పకూలిపోయిందని, ఈ పాపం కేసీఆర్‌ది కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. రోజమ్మ ఇంటికి పోయి రొయ్యల పులుసు తిని రాయలసీమ రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అనలేదా? మహబూబ్ నగర్ ప్రజలు నిన్ను గుండెల్లో పెట్టుకొని ఎంపీ గా గెలిపించుకుంటే కేసీఆర్ ఏం చేశావు? అని మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శల వర్షం కురిపించారు .

### పాలమూరు రుణం తీర్చుకుంటా..

పాలమూరు రుణం తీర్చుకోవడానికి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యానని సీఎం రేవంత్ అన్నారు. పాలమూరును పడాగ పెట్టింది కేసీఆరే.. నమ్మినందుకు నట్టేట ముంచాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాకముందే మమ్మల్ని దిగిపోమని బీఆర్ఎస్ సన్నాసులు అంటున్నారు. పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు. పాలమూరు వాళ్లది అమాయకత్వం కాదు మంచితనం.. తిక్క రేగితే డొక్క చీల్చి డోలు కడతం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. , తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదినది పాలమూరు బిడ్డ జిల్లెల చిన్నారెడ్డి, నానా కష్టాలు పడి వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకువస్తే కిషన్ రెడ్డి నేనే తీసుకువచ్చానని చెపుతున్నాడు అని సీఎం అన్నారు.

### కిషన్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు


మెట్రో విస్తరణ అనుమతులు, మూసీ నది ప్రక్షాళనకు నిధులు, రీజనల్ రింగ్ రోడ్డు కు అనుమతులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులు, కాళేశ్వరానికి నీటి కేటాయింపులు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. 12 ఏళ్ల మోదీ పాలనలో 24 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి, మోదీ తెలంగాణలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో కిషన్ రెడ్డి లెక్కపెట్టి చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణలో మోదీ రెండు బోడి ఉద్యోగాలు ఇచ్చాడు, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మంత్రి పదవులు ఇచ్చారని ఎద్దేవా చేశారు.

### అందరం కలిసి కేంద్రాన్ని అడుగుదాం..

రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు, నిధులపైన అన్ని పార్టీల ఎంపీలతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, అందరం కలిసి కేంద్రం దగ్గరకు వెళ్లి రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుదామని సీఎం రేవంత్ కోరారు. నిర్మలా సీతారామన్ తమిళనాడుకు మెట్రో తీసుకువెళ్లారు, కేంద్ర మంత్రి శోభా బెంగళూరు కి మెట్రో తీసుకెళ్లారు, సొంత రాష్ట్రం తెలంగాణ కు కిషన్ రెడ్డి ఎందుకు మెట్రో తీసుకురాడం లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన చేస్తే కేంద్రం వేల కోట్ల నిధులు ఇస్తోంది, మూసీ ప్రక్షాళన కు ఎందుకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావడం లేదు? కిషన్ రెడ్డి ఎందుకు పాములా బుస కొడుతున్నవు..ఎందుకు పగ పడుతున్నవు? తెలంగాణ కు ఏదో ఒకటి చేయాలని మోదీ సానుభూతి తో ఉన్నాడు.. కిషన్ రెడ్డి పగతో ఉన్నాడు.. సైంధవుడిలా అడ్డుపడుతున్నాడని సీఎం విమర్శించారు. తన మిత్రుడు కేసీఆర్‌కు అధికారం పోయిందని కిషన్ రెడ్డి బాధపడుతున్నాడని అన్నారు.

# ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించాలి

- ఈ నెల 8 నుంచి ప్రజాచైతన్య యాత్రలు
- సీపీఎంరాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు




**టీ మీడియా, మార్చి 2,విజయవాడ :**

ప్రజా సమస్యలపై ఈ నెల 8 నుంచి 17వ తేదీ వరకు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో తీర్మానించామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ, మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సూపర్ 6 హామీల్లో ముఖ్యమైన ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల స్పందనలు తెలుసుకుని ఏప్రిల్‌లో భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.మార్చి 22 నుంచి 28 వరకు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్ద సమస్యలపై ధర్నాలు, వినతుల సమర్పణ కార్యక్రమాలు చేపడతామన్నారు. విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రచార ఆందోళనా కార్యక్రమాలు చేపడతామన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై పోరు బాట పడతామని, అన్ని గ్రామాలకు ఒకేసారి ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు సవరణ చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తీసుకురావాలన్నారు. అన్నదాత సుఖీభవ అందరికీ ఇవ్వాలన్నారు. ప్రత్యేక హెూదా ఉంటే పెట్టుబడులు వస్తాయి, కానీ బడ్జెట్‌లో ప్రత్యేక హెూదాపై ప్రకటన లేదన్నారు.

# బీజేపీచీఫ్ వరించేది ఎవరిని

## లిస్ట్‌లో ఉన్నదెవరు..?
## పరిశీలనలో వివిధ సమీకరణాలు
## పేరుకోసం రాష్ట్ర యూనిట్లకు ఆదేశాలు



**టీ మీడియా, మార్చి2, ఢిల్లీ :**

భారతీయ జనతా పార్టీ కొత్త జాతీయాధ్యక్షుడి ప్రకటన మరో వారం, పది రోజుల్లో రానుంది. పార్టీ నియమావళి ప్రకారం జాతీయాధ్యక్షుడి ఎన్నిక జరగాలంటే దేశంలోని కనీసం సగం రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాలి. అయితే రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు జాప్యం కావడం, వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో బీజేపీ జాతీయాధ్యక్షుడి ఎన్నిక ఆలస్యమవుతూ వచ్చింది. ఇప్పటి వరకు దేశంలోని 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అంతర్గత ఎన్నికలు పూర్తయ్యాయి. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల యూనిట్లు కలుపుకుంటే మొత్తం 36. ఇందులో సగం పూర్తి కావాలంటే.. మరో 6 రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అప్పుడే జాతీయాధ్యక్షుడి ఎన్నిక చేపట్టేందుకు మార్గం సుగమమవుతుంది. ఈ మేరకు ఆ 6 రాష్ట్రాల్లో అధ్యక్ష ఎన్నికల కసరత్తు తీవ్రతరమైంది. తదుపరి అసెంబ్లీ ఎన్నికలు జరుపుకోనున్న రాష్ట్రాలైన తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అసోం, గుజరాత్ సహా రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఈ జాబితాలో ఉన్నట్టు తెలిసింది.వీటిలో బిహార్‌లో ఈ ఏడాది చివర్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, అధ్యక్ష మార్పు ఉండకపోవచ్చని, ప్రస్తుత అధ్యక్షుడికే కొనసాగింపు ఇవ్వవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు జాతీయాధ్యక్షుడిగా ఎవరిని ఎంపిక చేస్తారన్న విషయంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఎవరూ ఊహించని నేతలను తెరపైకి తెస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్న బీజేపీ అగ్ర నాయకత్వం ఈసారి జాతీయాధ్యక్షుడి విషయంలోనూ అలాగే వ్యవహరించవచ్చని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. మార్చి 15 తర్వాత మంచి రోజులు లేవు కాబట్టి ఈలోగానే కొత్త అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### పేరు ప్రతిపాదించండి

ఇదిలా ఉంటే.. జాతీయాధ్యక్షుడి కోసం పేర్లను ప్రతిపాదించాల్సిందిగా రాష్ట్ర యూనిట్లకు బీజేపీ కేంద్ర నాయకత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత బీజేపీ జాతీయాధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా (జేపీ నడ్డా) పదవీకాలం పూర్తయినప్పటికీ, ఆయనకు తాత్కాలికంగా పదవీకాలాన్ని పొడిగిస్తూ.. కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరిగే వరకు అధ్యక్ష బాధ్యతల్లో కొనసాగే వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే. బీజేపీ జాతీయాధ్యక్షుడిగా జేపీ నడ్డా 2019లోనే పగ్గాలు చేపట్టినప్పటికీ 2020లో ఆయన ఎన్నికకు అధికారిక ముద్ర పడింది. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆయన పదవీకాలాన్ని 2024 జులై వరకు పొడిగించారు. మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జేపీ నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలను అప్పగించారు. ఆ వెంటనే జాతీయాధ్యక్షుడి ఎన్నిక నిర్వహించి కొత్తవారికి బాధ్యతలు అప్పగించాల్సి ఉన్నప్పటికీ.. హర్యానా, జారండ్, మహారాష్ట్ర, జమ్ము-కాశ్మీర్, ఢిల్లీ రాష్ట్రాల్లో వరసగా అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో తాత్కాలికంగా వాయిదా వేస్తూ వచ్చారు. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కూడా ముగిసిన నేపథ్యంలో.. అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ వేగవంతమైంది.

### పరిశీలనలో వివిధ సమీకరణాలు

కీలక పదవులను అప్పగించే విషయంలో ఏ రాజకీయ పార్టీ అయినా సామాజిక, ప్రాంతీయ, మత, లింగ సమీకరణాలను పరిశీలిస్తుంది. తద్వారా ఆయా వర్గాలకు ప్రాధాన్యత కల్పించినట్టు సందేశాన్ని పంపిస్తూ.. ఎన్నికల సమయంలో లబ్ది పొందాలని చూస్తుంది. ఇప్పుడు బీజేపీ జాతీయాధ్యక్షుడి ఎన్నిక విషయంలోనూ పార్టీ అగ్రనాయకత్వం వివిధ సమీకరణాలను బేరీజు వేసుకుంటోంది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తర్వాత దక్షిణాది రాష్ట్రాల నుంచి అధ్యక్ష బాధ్యతలను ఎవరూ చేపట్టలేదు. 2002-2004 మధ్యకాలంలో వెంకయ్య నాయుడు బీజేపీ జాతీయాధ్యక్షుడిగా పనిచేయగా, ఆయన కంటే ముందు జానా కృష్ణమూర్తి 2001-2002 మధ్యకాలంలో, బంగారు లక్ష్మణ్ 2000-2001 మధ్యకాలంలో ఈ పదవిని అందుకున్న దక్షిణ భారతీయులుగా రికార్డుల్లో ఉన్నారు. హిందీ మాట్లాడే రాష్ట్రాలతో పాటు మరికొన్ని ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ విస్తరించి, బలంగా పాతుకుపోయినప్పటికీ.. దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక మినహా మరెక్కడా ఆ పార్టీకి అధికారం దక్కలేదు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం తెలంగాణ నుంచి కూడా ప్రాతినిధ్యం కనిపిస్తున్నప్పటికీ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇంకా తృతీయస్థానంలోనే ఉంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పార్టీ విస్తరణ అనుకున్నట్టుగా ముందుకు సాగడం లేదు. దీంతో దక్షిణాది ప్రజల భావోద్వేగాలను పసిగట్టి, అందుకు తగ్గ వ్యూహాలతో ముందుకెళ్లాలంటే దక్షిణాదికి చెందిన నేతకే అప్పగిస్తే ఫలితం ఉంటుందని అగ్రనాయకత్వం భావిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో దక్షిణాది

మిగతా 3లో..



# రూ.879.80 కోట్ల పనులకు శంకుస్థాపనలు

## సీఎంరేవంత్ పర్యటనకు అనుహ్య స్పందన

**టీ మీడియా, మార్చి 2, వనపర్తి బ్యూరో :**

ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలకు ముఖ్యమంత్రి ఎనుముల రెడ్డి శంకుస్థాపనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా

మిగతా 3లో..

# అవసరమైతే రోబోల సాయం

- ఎస్ఎల్‌బీసీ సొరంగంలోకి సీఎం రేవంత్
- సమన్వయంతో పని చేయాలని సూచన



**టీ మీడియా, మార్చి 2, హైదరాబాద్ బ్యూరో :**

ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక పనులను మంత్రుల బృందంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. రక్షణ చర్యలకు సంబంధించి బృందాలను సీఎం ఆరా తీశారు. సహాయక చర్యలను సీఎంకు రెస్క్యూ టీమ్ అధికారులు వివరించారు. కాసేపు సొరంగ మార్గంలో పనులను పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి బయటకు వచ్చి సంబంధిత అధికారులతో సమావేశం అయ్యారు. సొరంగంలో చేపట్టిన సహాయక చర్యలకు సంబంధించి సీఎం, మంత్రులకు వివరించారు.

### దేశవ్యాప్తంగా చర్చ

ఆపరేషన్‌లో ఇబ్బందులను సీఎం రేవంత్‌కు రెస్క్యూ టీమ్ వివరించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి తన అభిప్రాయాలు రెస్క్యూటీమ్‌తో పంచుకున్నారు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు కూడా రూపొందించుకోవాలని, ప్రధాని మోదీ కూడా తరచూ సహాయ చర్యలపై ఆరా తీస్తున్నారని, తాను ప్రధానిని కలిసినప్పుడు ఆయన వివరాలు అడిగారని తెలిపారు. ఇంకా ఏదైనా సహాయం కావాలంటే ఉత్తమ్‌ను అడగాలని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ అంశం గురించి చర్చించుకుంటున్నారని అన్నారు. ఆపరేషన్‌కు సంబంధించి ప్రతి అంశాన్ని డాక్యుమెంట్‌గా మార్చాలని తెలిపారు. సమయం వృథా కాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని సీఎంకు అధికారులు తెలిపారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.

మిగతా 3లో..

# రెండు సెంట్ల స్థలం పంపిణీ ప్రారంభం

## టిడ్కో సమస్యలను త్వరలోనే పరిస్కారం
## మంత్రి నారాయణ



**టీ మీడియా, మార్చి 2,అమరావతి :**

పేదల నివాసాలకు రెండు సెంట్ల స్థలం అందిస్తామని వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం, రాష్ట్రంలోనే మొదటిసారి నెల్లూరులో ఆ హామీని నెరవేర్చింది. ప్రభుత్వం జీవో విడుదల చేసిన తర్వాత, మొదటిసారి నెల్లూరులో 126 మంది పేదలకు రెండు సెంట్లు స్థలం మంజూరు చేశారు. అందుకు సంబంధించిన పట్టాలను మంత్రి నారాయణ పంపిణీ చేశారు.జాతీయ రహదారి విస్తరణలో స్థలాలు కోల్పోయిన 126 మంది పేదలకు, రెండు సెంట్ల స్థలం అందజేస్తూ పట్టాలు పంపిణీ చేశారు. అన్ని మున్సిపల్ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రకటించారు. బడ్జెట్?పై వైఎస్సార్సీపీ నాయకులు విమర్శలు చెయ్యడం అర్ధరహితమన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్ తీర్చిదిద్దారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, తల్లికి వందనం మేలో ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. టిడ్కో ఇళ్ల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి ప్రకటించారు.అదే విధంగా నగరంలోని భగత్ సింగ్ కాలనీలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, ఆట వస్తువుల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారు. శనివారం పింఛన్ల పంపిణీ కోసం భగత్ సింగ్ కాలనీకి వెళ్లిన మంత్రి పాఠశాల సమస్యలు తెలుసుకుని, ఆ మరుసటి రోజే ప్రహరీ, ఆట వస్తువులు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు.

# గందరగోళంగా కాంగ్రెస్ పాలన

- హామీ అమలులో పూర్తి వైఫల్యం
- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి



**టీ మీడియా,మార్చి2,సింగరేణి(కారేపల్లి):**
తెలంగాణలో కాంగ్రెస్ పాలన గందరగోళంగా మారిందని మాజీ శాసనసభ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి విమర్శించారు. ఆదివారం కారేపల్లి వచ్చిన ఆయన బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈసందర్భంగా ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు ఇంట్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ దేశం గర్వించే విధంగా అభివఅద్ధి చేసి చూపించారన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయరంగాలకు పెద్దపీట వేసి అభివృద్ధి, సంక్షేమానికి లోటు లేకుండా చేసారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామి అమలుకావటం లేదన్నారు. పాలించటంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని దీనికి ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత నిదర్శనమన్నారు. రైతులకు రుణామాఫీ చేయలేదు, రైతు భరోసా ఇవ్వలేదు. కూలీలకు ఇందిరమ్మ భరోసా అంటూ మండలానికి ఒక గ్రామానికి ఇచ్చి ఇచ్చామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హామీలును అమలయ్యేంతవరకు బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్, నాయకులు డొంకెన రవీందర్, పిల్లి వెంకటేశ్వర్లు, పుచ్చకాయల ఉదయ్‌కిరణ్, గంగరబోయిన సత్యం, వెగ్గళం రాజు తదితరులు పాల్గొన్నారు.



# మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి

- పోరాటానికి రైతాంగం తరలిరావాలి :సీపీఐ(ఎం)

**టీ మీడియా,మార్చి2,సింగరేణి(కారేపల్లి):**
మిర్చి పంటకు పురుగు, నల్లి, దోమ సోకి పెట్టుబడి పెరిగి, దిగుబడి తగ్గిందని ఈ దశలో ధర పడిపోవటంతో రైతు నిరాశా నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నాడని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) బృందం కారేపల్లి మండలంలో మిర్చి పంటలు, కల్లాలను పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నేత నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చికి ధర లేక రైతు దివాళ పరిస్థితిలో ఆదుకోవల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గతేడాది కనీస ధర రూ.25 వేలు ఉండగా నేడు అది మిర్చి రూ.11 వేలకు పడి పోయిందన్నారు. ధర పడిపోవటంతో రైతు ఆత్మస్థైర్యం దెబ్బతినే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో మిర్చి బోర్డు ఎర్పాటు చేయాలని, కనీస ధర రూ.25 వేలకు తగ్గకుండా రైతు నుండిమిర్చిని ప్రభుత్వం రంగ సంస్థల నుండి ప్రభుత్వం కొనుగోలు చేయించాలన్నారు. మిర్చి ధర రూ.25 వేలు ఇవ్వాలని, మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో 3వతేదిన జరుగు కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కరపటిసీతారాములు, జాటోత్ హరికిషన్, కల్తి రామచంద్రు, నునావత్ వస్రాం, భూక్యా లక్ష్మన్, నునావత్ చంద్రు, భూక్యా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, మార్చి 2, వనపర్తి బ్యూరో :**



రేవంత్ రెడ్డి బాల్యమంతా వనపర్తి జిల్లా కేంద్రంతో ముడిపడి ఉన్నందున ఈ ప్రాంత ప్రజల్లో ప్రత్యేక అభిమానం ఉంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారి వ న ప ర్తి లో ప ర్య టి స్తు న్నం దు న పోలీసులు గట్టిభద్రతా చర్యలు తీసుకున్నారు. వనపర్తి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పర్యవేక్షణలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో సీఎం పర్యటన ప్రశాంతంగా ముగిసిందని ఎస్పీ అన్నారు.సిఎం పర్యటన విజయవంతంగా బందోబస్తు నిర్వహించిన ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

- పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు




**టీ మీడియా,మార్చి 2, గోదావరిఖని :**
మధ్యభారతం,దండకారణ్యం,ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని పౌర హక్కుల రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో రాజ్యాంగ పరిరక్షణ అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మధ్యభారత దేశంలోని, దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని ఆవేదన చెందారు.ఈ విషయం పై రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కోరారు.ఆపరేషన్ కగార్ లో మావోయిస్టుల నెపంతో చంపేసిన ఆదివాసి కుటుంబాలకు రూ.2కోట్ల నష్టపరిహారం చెల్లించాలని, సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.డిఫెన్స్ పోర్స్ నాయకులు రాజేశం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పౌర హక్కుల సంఘం నాయకులు నారా వినోద్,బొడ్డుపల్లి రవి,లక్ష్మణ్,ప్రజాకవి,సామాజిక కార్యకర్త ఏలేశ్వరం వెంకటేశ్,రైతు కూలీ సంఘం వెలుతురు సదానందం, జి.రాములు,పార్వతక్క,సమతా సైనిక నాయకులు చీమల ఆనంద్,కమ్మగిరి శ్రీకాంత్,ఆదివాసి సంఘం నాయకులు సోయం జనార్ధన్,నేతకాని సంఘం నాయకులు కామెర ప్రకాష్,కుమ్మరి మల్లేష్,మేర సంఘం నాయకులు గూడూరి లవన్ కుమార్,బీసీ ఆజాద్ సంఘం నాయకులు శ్రావణ్,సింగరేణి కార్మికులు అక్కపెల్లి మహేందర్,రైతు సంఘం నాయకులు గొట్టే లింగన్న,నరేష్,పెల్లి మల్లన్న,స్వామి పాల్గొన్నారు.

# ప్రజలను సల్లంగ చూడయ్య

- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**టీ మీడియా, మార్చి 2, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి కళ్యాణము జాతర మహెూత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మహిమాన్విత దైవం మల్లన్న దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, అర్కల అనంత స్వామి, గాజుల రామారం డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మ తల్లీ జాతరలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 2, మేడ్చల్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లీ జాతర ఉత్సవాలలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చెన్నంగి వెంకటేష్ ముదిరాజ్, తలారి రాజ్ కుమార్ ముదిరాజ్, పిట్ల సత్యనారాయణ, చెలుకల అశోక్, పందుగ శ్రీశైలం ముదిరాజ్, టీంకు, లక్ష్మణ్, సంజీవ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బోటిక్ ప్రారంభించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 2, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 డివిజన్ సూరారం కాలనీలో శ్రీనివాస్ చెల్లెలు ప్రారంభించినటువంటి సిరి బోటిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి. ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి పున్నారెడ్డి, శ్రీనివాస్ వారి బంధుమిత్రులతో మాట్లాడుతూ వ్యాపారం ఎల్లప్పుడూ లాభసాడిగా జరుగుతూ దిన దినాభివృద్ధి చెందాలని కోరారు.

# ఘనంగా పూలే అంబేద్కర్ జ్ఞానమాల విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు

**టీ మీడియా,మార్చి 2,గోదావరిఖని :**
బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం 76 సంవత్సరాలు గడుస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎన్ టి పి సి పట్టణంలో పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాలు చేపట్టారు,ఆలయ ఫౌండేషన్ సిఈఓ తీట్ల రమేష్ బాబు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో-కన్వీనర్ పెగడపల్లి నారాయణ లు ఎన్ టి పి సి (జ్యోతి నగర్) పట్నంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.దళిత బడుగు అనగారిన వర్గాల హక్కుల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.పూలే అంబేద్కర్,ను స్పూర్తిగా తీసుకొని దళిత బహుజనలు ముందుకు వెళ్లాలని అన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎన్ టి పి సి పట్టణ అధ్యక్షులు దొమ్మటి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు సురేష్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్, మూడో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్,సానాపూర్ శ్రీనివాస్,రేవల్లి లక్ష్మణ్,రెండో డివిజన్ అధ్యక్షులు నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.






# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు 25% రాయితీ

- మున్సిపల్ కమిషనర్ యాదయ్య

**టీ మీడియా, మార్చి 2, అచ్చంపేట :**



అనాథరైజ్డ్ లేఅవుట్ల యందలి ప్లాట్లు , అనాథరైజ్డ్ లేఔట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం (జీవో నెం.28 తేదీ. 20.02.2025) జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపినారు. దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ లో తెలియజేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు నె%శీ%.8008664194 సంప్రదించాలని సూచించారు.



# రుచికి చిరునామాగా నాయుడు కిచెన్

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, మార్చి 2, మేడ్చల్ :**
సూరారం డివిజన్ సాయిబాబా నగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన "నాయుడు కిచెన్" ను బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన అద్వితీయ రుచులకు చిరునామాగా "నాయుడు కిచెన్" నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, వెంకటస్వామి, మహమ్మద్ యూసుఫ్, తారా సింగ్, కావాలి రవి తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై పోరాడిన వ్యక్తి శ్రీపాదరావు

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..

**టీ మీడియా, మార్చి 2, సూర్యాపేట**
ప్రజా సమస్యలపై దుద్దిల్ల శ్రీపాదరావు నిరంతరం పోరాడినారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల్లో కలెక్టర్ తేజస్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ..పేద ప్రజల సమస్యల పరిష్కారం కోస%శీ% నిరంతరం పోరాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డియం మార్కెటింగ్ శర్మ, డిపిఓ నారాయణ రెడ్డి, ఇడి యస్సి కార్పొరేషన్ శ్రీనివాస నాయక్, యస్ సి అభివృద్ధి అదికారి లత, టి ఎన్ జి ఒ సెక్రటరి దున్న శ్యామ్, డిటి సాఘగౌడ్, ఎఓ సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 2, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కొంపల్లి మున్సిపాలిటీ దుల్లపల్లి వాసులు రవీందర్ కుమార్తె వివాహం లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరి శివ కుమార్ గౌడ్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, దొడ్ల శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి మరియు కోలన్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.



# ఉచిత మెడికల్ క్యాంపు

- ప్రారంభించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 2, మేడ్చల్ :**
125 డివిజన్ గాజులరామారంలో గల చంద్రగిరి నగర్ చౌరస్తాలో ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన శ్రీ .ఎస్. పి. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుల సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ షుగర్, బిపి , ఈసీజీ లాంటి వైద్య సదుపాయాలను పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉపయోగించుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ , నాయకులు లాల్ మహమ్మద్ , రాములు గౌడ్ గారు,ఆసిఫ్ ,అహ్మద్, సుఖదేవ్, మహేష్ గౌడ్, మరలింగ ,పవన్ పున్నన్న అభిమాన సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట

- హాజరైన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఎమెల్సీ మధుసూధనచారిలు

**టీ మీడియా, మార్చి 2,సింగరేణి(కారేపల్లి):**



కారేపల్లిలో నూతనంగా నిర్మించిన పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట ఆదివారం ఘనంగా జరిగింది. ప్రముఖ వేదపండితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విగ్రహాలు, ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో విఘ్నేశ్వర, వాస్తు పూజ, అష్టదిక్పాలకులకు పూజలు చేసి బ్రహ్మముహూర్తాన దేవతా విగ్రహాలను, ధ్వజస్తంభాన్ని భక్తులు హర్షాధ్వనుల మధ్య ప్రతిష్ట జరిపారు. అలయం ప్రాంగణంలో శ్రీ అంజనేయస్వామి విగ్రహాన్ని ప్రముఖ వ్యాపారి దుగ్గినేని చంద్రశేఖర్ దంపతులు పూజలు నిర్వహించి అవిష్కరించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నప్రసాదా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



కారేపల్లిలో జరిగిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్టకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ శాసన సభ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి లు వేరువేరుగా హాజరై అలయం, యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మధుసూధనాచారి మాట్లాడుతూ అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను ఎండగట్టిన సంస్కర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని కొనియాడాకు. తన శిష్యులుగా కుల, మతాలకు అతీతంగా చేర్చుకోని మనుషులంత ఒకటే అని చాటిచెప్పారన్నారు. భౌగోళికంగా జరగబోయే సంఘటనలు లెక్కలు కట్టి ముందే హెచ్చరించి కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామి అని ఆయన అందరికి స్పూర్తి కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుమ్మోజు రామమ్మూర్తి, వేములూరి కోటాచారి, అద్దంకి నాగేశ్వరరావు, పోలోజు నర్సయ్య, అబ్బనపురి వెంకటేశ్వర్లు, తాటికొండ వెంకటాచారి, అనంతారపు వెంకటాచారి, వెగ్గళం పుల్లాచారి, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాప్(టోనీ), పెద్దబోయిన ఉమాశంకర్, మల్లెల నాగేశ్వరరావు, పొలగాని శ్రీనివాస్, కడియాల సుధాకర్, ఇమ్మడి రమాదేవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# 7 డిపోల కార్మికులకు ఒక్కరే డాక్టర్

## ఆర్టీసీ రీజినల్ ఆసుపత్రిలో వైద్యుల కొరత





**టీ మీడియా, మార్చి 2,నెల్లూరు:**
నెల్లూరులోని ఆర్టీసీ కార్మికుల రీజినల్ ఆసుపత్రి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా తయారైంది. 7 డిపోల పరిధిలోని కార్మికులకు ఇదొక్కటే ఆసుపత్రి. ఇక్కడ సేవలందించే వైద్యులు కూడా ఒక్కరే. స్పెషలిస్ట్ డాక్టర్లు ఉండరు, మందులు సరిగ్గా దొరకవు. కార్మికులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలకు వేలు ఖర్చుపెట్టాల్సి వస్తుంది.నెల్లూరు నగరంలోని గవర్నమెంట్ ఆసుపత్రికి ఎదురుగా ఆర్టీసీ డిస్పెన్సరీ వైద్యశాల ఉంది. ఆర్టీసీ కార్మికులు, రిడైర్డ్ కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు నూతన భవనం నిర్మాణం చేశారు. ఈ ఆసుపత్రిలో కొన్ని సమస్యలు కారణంగా వైద్యం కోసం వచ్చే వారి సంఖ్యం తగ్గిపోతుంది. గత రెండేళ్లకు ముందు ప్రతి రోజు 100 ఓపిలకుపైగా నమోదు అవుతుంటాయి. సరైన వైద్యం అందకపోవడంతో రోగులు సంఖ్య క్రమంగా తగ్గిపోయింది. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారు.రిటైర్డ్ స్టేజ్?లో ఆ ఒక్క డాక్టర్: గతంలో ఇక్కడ ఇద్దరు డాక్టర్లు ఉండేవారు. ప్రస్తుతం ఒక్క డాక్టర్ మాత్రమే ఉన్నారు. ఆ డాక్టర్ కూడా రిటైర్డ్ స్టేజ్?లో ఉన్నారు. ఈ డాక్టర్ సెలవు పెడితే 2, 3 రోజులు ఆసుపత్రిలో వైద్యం ఆగిపోతుంది. ఈసీజీ ఉన్నా రెండో డాక్టర్ లేక మొక్కుబడిగా ఆసుపత్రి కొనసాగిస్తున్నారు. ల్యాబ్? బోర్డులో ఉన్న అన్ని పరీక్షలు చేయడంలేదని ఆర్టీసీ ఉద్యోగులు అంటున్నారు. ఇంతే కాకుండా ఇక్కడ మందులు కొరత ఉంది. డాక్టర్ మందులు రాస్తే బయటకు వెళ్లి కొనుక్కోవలసి వస్తుందని ఉద్యోగులు వాపోతున్నారు. అరకొర వసతులు ఉండటంతో ఆర్టీసీ వైద్యశాల సేవలను వినియోగించుకునే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోయింది. ఆసుపత్రి పరిధిలో 7 ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. 4000 మంది ఉద్యోగుల కోసం ఈ డిస్పెన్సరీని నిర్మాణం చేశారు. వారానికి ఒక స్పెషల్ డాక్టర్ వచ్చి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాల్సి ఉంది అయితే ఆ డాక్టర్లు సరిగా రావడంలేదని ఉద్యోగులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెండో డాక్టర్?ని నియామకం చేసి మందులు కొరత లేకుండా చేయాలని ఇంక స్పెషలిస్ట్ డాక్టర్లు నియమించి పూర్వవైభవం తీసుకురావాలని ఆర్టీసీ ఉద్యోగులు కోరుతున్నారు.

# బీజేపీచీఫ్ వరించేది ఎవరిని

రాష్ట్రాల నుంచి రేసులో ఎవరున్నారన్నది పరిశీలిస్తే.. బీజేపీ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ దక్షిణాదిన కర్ణాటకకు చెందినవారే. ఆయన జాతీయస్థాయిలో అధ్యక్షుడి తర్వాత అత్యంత ప్రాధాన్యత కల్గిన పదవిలో పనిచేస్తున్నారు. దేశవ్యాప్తంగా లోతైన అవగాహన ఉంది. పైపెచ్చు బీజేపీ సైద్ధాంతిక మాతృసంస్థ "రాష్ట్రీయ స్వయం సేవక్ నుంచి వచ్చారు. కాబట్టి ఆయన పేరును పరిశీలించవచ్చని కొన్ని కథనాలు వినిపిస్తున్నాయి. అలాగే బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయాధ్యక్షుడిగా ఉన్న డా. కే. లక్ష్మణ్ (తెలంగాణ), మహిళా మోర్చా జాతీయాధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ (తమిళనాడు)కూడా దక్షిణాదికి చెందినవారే. పైగా బీజేపీ అనుబంధ విభాగాలకు జాతీయాధ్యక్షులుగా పనిచేస్తున్నందున వారికి జాతీయస్థాయి రాజకీయాలపై అవగాహన ఇప్పటికే ఉంది. వీరిలో వనతి శ్రీనివాసన్ మహిళ కావడంతో ఆ సమీకరణాల్లోనూ ఆమెకు అవకాశాలు మెండుగా ఉన్నాయి.బీజేపీ ఇప్పటి వరకు రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, లోక్‌సభ స్పీకర్ సహా మరెన్నో పదవులను మహిళలకు కట్టబెట్టినప్పటికీ, ఆ పార్టీ జాతీయాధ్యక్ష పదవిలో ఇప్పటి వరకు ఒక్క మహిళ కూడా లేదు. చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేసిన కమలనాథులు.. అధ్యక్ష పదవిని సైతం మహిళ చేతిలో పెట్టి జనాభాలో సగం ఉన్న మహిళల మనసు గెలుచుకునే ప్రయత్నాలు చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.జాతీయాధ్యక్షుడి రేసులో వీరితో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి (తెలంగాణ), ప్రహ్లాద్ జోషి (కర్ణాటక) పేర్లు కూడా వినిపించాయి. అయితే ఇద్దరూ అనాసక్తి ప్రదర్శించినట్టు తెలిసింది. ఇక ఉత్తరాది రాష్ట్రాల నుంచి భూపేంద్ర యాదవ్, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్ వంటి నేతల పేర్లు రేసులో వినిపిస్తున్నాయి. అలాగే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలిచినప్పటికీ.. ముఖ్యమంత్రి పదవికి దూరమైన మాజీ సీఎం వసుంధర రాజే పేరు సైతం అధ్యక్ష పదవి రేసులో వినిపిస్తోంది. పార్టీలో ప్రధాన కార్యదర్శిగా ఉన్న సునీల్ బన్సల్, మహారాష్ట్ర బీజేపీ నేత వినోద్ తావ్డేలు సైతం రేసులో ఉన్నారు.



## టూరిజం గెస్ట్ హౌస్ పరిశీలించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 2, వనపర్తి బ్యూరో :**
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని టూరిజం గెస్ట్ హౌస్ అక్కడికి వెళ్లి పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ శ్రీ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారితో పాటు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ , శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి రాములు యాదవ్, శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, మండల ఉపాధ్యక్షులు విష్ణు ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, నాగరాల శ్రీధర్, జానంపేట ఇమ్రాన్ , పెబ్బేరు యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ , ప్రవీణ్ లక్ష్మణ్ సాగర్ నవీన్ అధికారులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టకు1,01,116 లు విరాళం

**టి మీడియా, మార్చి 2, పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండలం లోని మొండికుంటలో నూతనంగా రామాలయం నిర్మించి, ఈ నెల 9 వ తారీఖున ప్రతిష్టించనున్న శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్టకు, ప్రముఖ వాస్తు సిద్ధాంతి,వాస్తు రత్న అవార్డు గ్రహీత, మొండికుంట వాస్తవ్యులు డాక్టరేట్ పదిరావూరి శ్రీనివాసాచారి దంపతులు ఆదివారం 50వేల రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణ సమయంలో 51116 రూపాయలు విరాళం అందజేసిన ఆయన, నేడు ( ఆదివారం)అదనంగా మరో 50000 రూపాయలను విరాళంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు . ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పదిరావూరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వాహనాల వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లు

- సి ఐ వెంకటేశ్వరరావు

**టి మీడియా, మార్చి 2, పినపాక ప్రతినిధి:**
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనం వెనుక భాగంలో రేడియం స్టిక్కర్ ను తప్పనిసరిగా వేయించాలని ఏడూళ్ల బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు సూచించారు. ఆదివారం సాయంత్రం సీతారాంపురం గ్రామం వద్ద ట్రాక్టర్లను ఆపి రేడియం స్టిక్కర్లు స్వయంగా వేయించారు. అనంతరం సి ఐ మాట్లాడుతూ,రాత్రి వేళల్లో వాహనాలు, ట్రాక్ ల వెనక భాగం కనపడక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా వాహన యజమానులు తమ వాహనాల వెనుక రేడియం స్టిక్కర్లు వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రూ.879.80 కోట్ల పనులకు శంకుస్థాపనలు

కేంద్రం మరియు మండలములలోరూ. 40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 510 కోట్లు, నూతన ఐటీ టవర్ భవన నిర్మాణానికి 22 కోట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రూ. 47.50 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు, 30 పడకల ఆస్పత్రి భావనము (పెబ్బేర్) నిర్మాణపు పనులకు రూ. 11.20 కోట్లు, శ్రీరంగాపూర్ ఆలయానికి పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు 1.5 కోట్లు, రూ. 35 కోట్ల వ్యయంతో సి.ఆర్.ఆర్. రోడ్ల పనులు, వనపర్తి నియోజకవర్గంలో గిరిజన ఆవాసాల అభివృద్ధి పనులకు రూ. 12.60 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్య మంత్రి శంకుస్థాపనలు చేశారు. దీనితోపాటు కాసిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం సమగ్ర సర్వే పనులకు కూడా శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఇన్చార్జి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పంచాయతీరాజ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసన సభ్యులు తుడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గారు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**టీ మీడియా మార్చి 2 ,ఆత్మకూరు:**
ఆత్మకూరు పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చర్ల పరమేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది మొదటిరోజు తెరు రథోత్సవాన్ని లాగి వైభవంగా నిర్వహించారు. తేరు లో పరమేశ్వర స్వామిని రథోత్సవంలో ఉంచి రథాన్ని లాగుతారు. అంతకుముందు ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి చర్ల పరమేశ్వర స్వామి దేవాలయం వరకు పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవలో శిశుమందిర్ చిన్నారులు కోలాటం వేసి నృత్యాలు చేసి అలరించారు. మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని పరమేశ్వర స్వామి జాతర సందర్భంగా చెరువులో బోటు షికారు ప్రారంభించారు. మొట్టమొదటిసారిగా బూటు షికారు ఆత్మకు చెరువులులో ప్రారంభించినందున చిన్నారులు ఆనందంగా బోటు షికారు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చర్ల పరమేశ్వర స్వామి కమిటీ అధ్యక్షులు నరసింహారావు కార్యదర్శి సాయి వెంకట రాఘవ కోశాధికారి మనివర్ధన్ రెడ్డి భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి కిసన్మానం చేసిన ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, మార్చి 2, వనపర్తి బ్యూరో :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంగా శాలువతో సన్మానం చేసిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నేషనల్ హెడ్ ఏఐపిసీ.వనపర్తి లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వచ్చినందుకు వారికి ధన్యవాదములు తెలియచేయడం జరిగింది.

# అవసరమైతే రోబోల సాయం

### గత ప్రభుత్వంపై ఆరోపణలు

ఎలాంటి ప్రాణ నష్టం ఉండకూడదనే ఉద్దేశంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల్లో మనుషులు, మిషిన్లతో పాటు అవసరమైతే రోబోల సాయం తీసుకునే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్‌ను 2005-2006లో ప్రారంభించారని, 2014 తెలంగాణ ఏర్పడే నాటికి 32 కిలోమీటర్ల టన్నెల్ పూర్తయిందని గుర్తు చేశారు. కానీ, గత పది సంవత్సరాలు బీఆర్?ఎస్? ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఆరోపించారు.ఈ పనులు చేస్తున్న సంస్థ విద్యుత్ బిల్లులు చెల్లించలేదని విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశారని, దీంతో గత పది సంవత్సరాలు టన్నెల్ పనులు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయని అన్నారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించాలని నిర్ణయించామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రాజెక్టును పూర్తి చేయాలని, ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించామని అన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్‌కు కావాల్సిన విడి భాగాలను అమెరికా నుంచి తెప్పించి పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకున్నామని కానీ, అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.గల్లంతైన కుటుంబాలకు అన్ని పార్టీలు అండగా ఉండాలి : ప్రమాదాలు జరిగినప్పుడు రాజకీయాలు చేయడం కాదని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని రేవంత్ రెడ్డి తెలిపారు. విపత్తు టైంలో జాతీయ స్థాయిలో నిపుణులైన 11 కేంద్ర సంస్థలు, ప్రైవేటు ఏజెన్సీలు తొమ్మిది రోజులుగా సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయని గుర్తు చేశారు. గల్లంతైన 8 మంది ఆచూకీ ఇప్పటి వరకూ తెలియలేదని, ఈ ఆపరేషన్ కొలిక్కి రావడానికి మరో రెండు, మూడ్రోజుల టైం పడుతుందని అధికారుల సమీక్షలో తేలిందని అన్నారు. కన్వేయర్ బెల్ట్ పాడవటం వల్ల సిల్టు తొలగించేందుకు ఆటంకం ఏర్పడిందని, సోమవారం సాయంత్రానికి కన్వేయర్ బెల్ట్ అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారని తెలిపారు. మట్టి తీసిన తరువాత మిషన్ తొలగించి, గల్లంతైన వారిని గుర్తించాల్సి ఉంటుందని అన్నారు.ఇలాంటి ప్రమాదంపై రాజకీయం చేయడం తగదని, సొరంగంలో గల్లంతైన కుటుంబాలకు అన్ని పార్టీలు అండగా ఉండాలని సూచించారు. మనో ధైర్యం కోల్పోలేదని, మరింత పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందని వివరించారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, టన్నెల్ పనుల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదనే ఉద్దేశంతో మనుషులు మిషిన్లతో పాటు అవసరం అయితే రోబోలను ఉపయోగించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.




# శాస్త్రీయ ఆలోచనలు పెరగాలి

### -జెవివి ఆవిర్భావ సదస్సులో కెఎల్ కాంతారావు

**టీ మీడియా, మార్చి 2, ఖమ్మం:**
సమాజంలో శాస్త్రీయ ఆలోచనలు పెరిగేందుకు జెవివి కార్యకర్తలు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు కెఎల్ కాంతారావుపేర్కొన్నారు. ప్రపంచీకరణ దుష్ఫలితాలవల్లమనిషిలోఅభద్రతాభావంపెరిగిందని, దీంతోమూఢనమ్మకాలవైపు పయనిస్తున్నాడనిఅన్నారు.అందుకేమూఢనమ్మకాలనిర్మూలనకు పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.జనవిజ్ఞాన వేదిక అవతరణదినోత్సవంసందర్భంగా ఆదివారం ఖమ్మంలోనిజెడ్పీ మీటింగ్ హాల్‌లో సదస్సు జరిగింది. జిల్లా అధ్యక్షులు వి.మోహన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో కెఎల్ కాంతారావు మాట్లాడరు. రు. జెవివిపూర్వపు రాష్ట్ర అధ్యక్షులు కట్టా సత్యప్రసాద్ రు. తొలుత జెవివిమొదటి కన్వీనర్ వాసిరెడ్డి మల్లిఖార్జున్‌రావు జెండావిష్కరణ గావించారు. అనంతరం ప్రారంభమైన సభ వంజాకు లక్ష్మీనారాయణ సంతాప తీర్మానాన్నిప్రవేశపెట్టారు.సభలోజెవివినాయకులుప్రతాప్, పొత్తూరిసీతారామారావు,దేవేంద్ర, మధుతదితరులుతమఅనుభవాలనుపంచుకున్నారు. ఇంకా సభలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, మచ్చా సూర్యనారాయణ, వంజాకు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.శివన్నారాయణ,సమత కన్వీనర్ కె.రాములమ్మ, జెవివి ప్రారంభ సభ్యులు ఝాన్సీ కుమారి,జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హాస్టల్ డే వేడుకలు

**టీ మీడియా, మార్చి 2, ఖమ్మం:**
ఖమ్మం నగరం లోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహం (ఎ) నందు ఆదివారం హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వసతి గృహ సంక్షేమ అధికారిని నెల్లూరి విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిజివో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు హాస్టళ్ళ ద్వారా అనేక సదుపాయాలు ఇస్తుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షలు లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. హాస్టల్ డే వేడుకను ఘనంగా నిర్వహించిన హాస్టల్ సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు,టిఎన్‌జివో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, ఇన్చార్జి ఎస్ డబ్ల్యు ఓ అబ్దుల్ రావుఫ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, ఉద్యోగ సంగం నాయకులు, మన్మధరావు, సుధాకర్,వసతి గృహ సంక్షేమ అధికారిణి జి.వరలక్ష్మి , టీ.స్టాలిన్, మల్లరెడ్డి, వసతి గృహ సిబ్బంది, తల్లి దండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ముగ్గురు రియల్మాయగాళ్లపై కేసు

**టీ మీడియా, మార్చి 2, ఖమ్మం :**
ముగ్గురు రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఖమ్మం నగర పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. తప్పుడు డాక్యుమెంట్లు, డబుల్ రిజిస్ట్రేషన్లతో మోసం చేస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాపై కేసు నమోదు చేసినట్లు ఖానాపురం హవేలీ సీఐ భానుప్రకాశ్ ఓ ప్రకటనలో తెలిపారు. భూములు లేకపోయినా తప్పుడు రిజిస్ట్రేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ద్వారా రుణాలు ఇప్పిస్తామంటూ అమాయకులను నమ్మించి ఈ ముఠా మోసం చేస్తోందని చెప్పారు.ఇటీవల ఖమ్మం నగరంలో భూముల క్రయ, విక్రయాలు తగ్గడంతో అక్రమార్జనకు అలవాటు పడిన మాయగాళ్లు ఖరీదైన భూములకు డాక్యుమెంట్లు సృష్టిస్తూ, తప్పుడు రిజిస్టర్ డాక్యుమెంట్లకు రుణాలు ఇప్పిస్తున్నారని చెప్పారు. ఇటువంటి దందాతో సంబంధం గల రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న మధురా నగర్ ప్రాంతానికి చెందిన షేక్ బడే సాహెబ్, చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన కొత్తపల్లి వేంకటేశ్వర్లు, తిప్పర్తి అశోక్ కుమార్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.ఈ ముఠా నుంచి మోసాలకు సంబంధించిన అనేక రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కొత్త రకం దందా వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు జరుగుతుందని సీఐ భాను ప్రకాష్ పేర్కొన్నారు.